<u>**Distribution of Blankets and Bath TowelsS**</u>

The NSS Unit of Usharama College, Gannavaram, organized a **distribution programme of blankets and bath towels** for the benefit of students of *Manasika Vikasa Kendram* and **orphan students without parents** in Pottipadu village and Gannavaram. This programme was conducted as a part of social responsibility and community service to support the underprivileged sections of society.

Under the guidance of **NSS Programme Officer Dr. V. Sri Hari Babu**, the NSS volunteers actively participated in organizing and successfully executing the programme. A total of **250 blankets and 250 bath towels** were distributed to students of **Manasika Vikasa Kendram, Gannavaram**, and **orphan students in Pottipadu village**.

The programme began with a brief address highlighting the importance of community service and social welfare. The volunteers personally distributed the materials to the beneficiaries, interacting with them and understanding their needs. The beneficiaries expressed their gratitude and happiness for the support extended by Usharama College NSS Unit.












ABN ఆంధ్రజ్యోతి




అనాథపిల్లలు, మానసిక వికలాంగులకు దుప్పట్లు, టవెల్స్ పంపిణీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## అనాథలకు దుప్పట్ల పంపిణీ

**ఉంగుటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) :** ఉషారామా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అనాథలకు దుప్పట్లు, టవెల్స్ పంపిణీ చేశారు. పొట్టిపాడు వన్‌వే మిషన్ ఆశ్రమంలో, దావాజిగూడెంలోని మానసిక వికాసకేంద్రంలో 250దుప్పట్లు, 250బాత్‌టవెల్స్ పంపిణీచేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు మాట్లాడుతూ సమాజంలో అవసరంలో వున్న వారికి చేయూతనందించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

## దుప్పట్లు పంపిణీ




**గన్నవరం:** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఉంగుటూరు మండలం తేలప్రోలులోని ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. దావాజిగూడెంలోని స్పందన మానసిక వికాస కేంద్రం , పొట్టిపాడులోని వన్ వే విలేజ్ అనాథ పిల్లల ఆశ్రమంలో 250 మందికి దుప్పట్లు, టవళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీవీకెఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని సేవాభావంతో ఆరంభించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దివ్యాంగులైన విద్యార్థులు, అనాథ ఆశ్రమంలోని పిల్లలకు అవసరమైన సామగ్రిని అందజేసిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థుల్లో మానవతా విలువలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

02/01/2026 | Penamaluru | Page : 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## సమాజ సేవలోనే సంతృప్తి

**గన్నవరం (గ్రామీణం, న్యూస్‌టుడే:** సమాజ సేవలోనే సంతృప్తి దాగి ఉందని, గాడి తప్పుతున్న యువతకు సరైన మార్గం చూపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీహరిబాబు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విజయవాడ నగరం, దావాజీగూడెం, నూజివీడు, ఉయ్యూరు పరిసర ప్రాంతాల్లో బస్టాండ్, రైల్వేస్టేషన్, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న ఒంటరి పేదలకు దప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. సుమారు 500 దుప్పట్లు పంపిణీ చేసినట్లు విద్యార్థులు తెలిపారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు



ఉప్పులూరు : నిత్యావసరాలు అందజేస్తున్న ప్రతినిధులు

**ఉప్పులూరు (కంకిపాడు):, న్యూస్‌టుడే:** విజయవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ నుంచి జనవరి 1వ తేదీ వరకు మండలంలో 100 మందికి దుప్పట్లు, నిత్యావసరాలు అందజేశామని సంఘ ... మంలో ఏఎంసీ ఛైర్మన్ అన్నే ధనయ్య, నీటి సంఘం అధ్యక్షుడు కనగాల సుబ్బారావు, పీఏసీఎస్ ఛైర్మన్ పడవల మధుసూదనరావు తదిత...

Date : 02/01/2026 EditionName : ANDHRA PRADESH( AMARAVATI KRISHNA ) PageNo : 04

ఆంధ్రప్రభ

## ఉషారామా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ధాతృత్వం



**ఉంగుటూరు, జనవ రి1 (ఆంధ్రప్రభ):** నూతన సంవత్సరం వేడుకలను పురస్కరిం చు కొని ఉషా రామా ఇంజనీరిం గ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు దాతృ త్వాన్ని చాటుకు న్నారు. గన్నవరం, పొట్టి పాడు గ్రామా ల్లో పేద విద్యార్థులకు గురు వారం ఉదయం దుప్పట్లు, బాత్ టవల్స్ ను పంపిణీ చేశారు. నూతన సంవత్స రం అంటే కొత్త ఆశలు ఆలోచనలు ఇటువంటి సమయంలో సమా జంలో అవసరం ఉన్న వారికి చేయూతనివ్వడం నిజమైన నూతన సంవత్సర సంబరాలనీ ప్రిన్సి పాల్ జి వి కేఎస్ వి ప్రసాద్ పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో మానవ విలువలు, సామాజిక బాధ్యత నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని ఆకాంక్షించారు. నూత న సంవత్సరాన్ని సేవాభావంతో ఆరంభించాలనే సంకల్పం తో ఉషా రామా ఎన్ ఎస్ ఎస్ యూనిట్ చలి కాలం దృష్ట్యా దుప్పట్లను పంపిణీ చేసినట్లు ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీ సర్ శ్రీహ రి బాబు తెలిపారు. గన్నవరం మానస కేంద్రంలో ఉన్న వారి కి పొట్టి పాడు వన్ వే మిషన్ అనాథ విద్యార్థులకు అవసర మైన వస్తువులను స్వయం గా అంద జేశా రు.

02/01/2026 | Krishna | Page : 14
Source : https://epaper.prabhanews.com